వానరం.. జనాల్లో కలవరం

- తరిమేందుకు వెళ్తే దాడులు
- బెంబేలెత్తుతున్న జనం
- కొనసాగుతున్న దాడుల పరంపర



హుజూరాబాద్ పట్టణంలో గుంపుగా సంచరిస్తున్న వానరాలు

హుజూరాబాద్: వానరాలు.. వనాలు వదిలి జనార ణ్యంలో సంచరిస్తున్నాయి. పల్లెలు, పట్టణాల్లో తిరుగుతూ ఇళ్లు, పెరటి తోటలు, పంట పొలాలను చిందరవందర చేయడమేగాక ప్రజలను భయాం దోళనకు గురిచేస్తున్నాయి. వందల సంఖ్యల్లోని కోతులు ఇళ్లలోకి చొరబడి ఆహార పదార్థాలు, ఇతర సామగ్రిని ధ్వంసం చేస్తున్నాయి. అదిరించిన వారిపై దాడులు చేస్తున్నాయి. కళ్ల ముందే విలువైన వస్తువులు ఎత్తుకెళ్తున్నా..వాటిని పాడు చేస్తున్నా ఏమి చేయలేని పరిస్థితిలో ఉన్నామని ప్రజలు వాపోతున్నారు. కోతుల బెడద నుంచి తప్పించుకు నేందుకు ప్రజలు ఖర్చుకు వెనుకాడండా రక్షణ కోసం ఇంటి చుట్టూ ఇనుప జాలీలు, సోలార్ ఫెన్సింగ్ ఏర్పాటు చేసుకుంటున్నారు. కోతుల దాడిలో పలువురు గాయపడి ఆసుపత్రుల్లో చికిత్స పొందిన, పొందుతున్న సంఘటనలు అనేకం ఉన్నాయి.

తరిమేందుకు వెళ్తే దాడులు

మనుషులు కనబడితే చాలు మీదికి వస్తూ దాడి చేస్తున్నాయి. ఇళ్లల్లోని వస్తువులను రోడ్లపై పడేస్తు న్నాయి. ఇళ్లలోకి వచ్చిన వానరాలను వెళ్లగొట్టేం దుకు ప్రయత్నించినవారిని గాయపరుస్తున్నాయి. హుజూరాబాద్ పట్టణ, మండలంలో 2024 సంవ త్సరంలో 292, 2025 సంవత్సరంలో 128 మంది కోతుల దాడిలో గాయపడినట్లు వైద్యాధికారుల లెక్కల చెబుతున్నాయి. కోతుల దాడిలో ఇటీవల పట్టణానికి చెందిన ప్రభుత్వ ఉద్యోగి సుదర్శన్ తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతూ మృతి చెం దాడు. గురువారం పట్టణంలోని బాలికల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో హిందీ టీచర్‌గా పనిచేస్తున్న ఇమ్మడి సంపత్‌కుమార్ విద్యార్థులను రక్షించే క్రమంలో కోతుల దాడిలో గాయపడ్డారు. ఉపాధ్యాయుడిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తర లించారు.

కాంక్రీట్ వనాలుగా మారుతున్నా పచ్చటి పరిసరాలు

పెరుగుతున్న జనాభా, ప్రజలు ఇంటి కలను నెరవే ర్చుకునేందుకు స్థలాల విక్రయం పెరుగుతుండటం తో పచ్చటి పరిసరాలు కాంక్రీట్ వనాలుగా మారు తున్నాయి. దీనికి తోడు గుట్టల ప్రాంతాల్లో క్వారీ, గ్రానైట్ వ్యాపారం సాగిస్తున్నారు.. ఫలితంగా గుట్టల్లో ఉండాల్సిన వానరాలు జనంలోకి వస్తు న్నాయి. దీంతో కోతుల సమస్య రోజురోజుకు తీవ్ర మవుతోంది. చుట్టూ ఉన్న పరిసరాలను కాపాడా ల్సిన బాధ్యత అందరిపై ఉంది.

కోతుల బెడద అరికట్టాలి



కోతుల బెడద ఎక్కువైంది. ఇంట్లోకి కావాల్సిన నిత్యావసరాలు కొనుగోలు చేసుకొని వస్తుంటే ఇంటి డాబాలపై, గోడలపై కూర్చొని భయాందోళనకు గురిచేస్తున్నాయి. వాటిని ఏమీ అనకపోయినా మీదికి వచ్చి దాడి చేస్తున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి కోతుల బెడద అరికట్టాలి.

–శారద, గృహిణి, హుజూరాబాద్

బయటకు రాలేకపోతున్నాం



ఎటువైపు నుంచి కోతులు దాడి చేస్తాయో అనే భయంతో బతుకుతున్నాం. మూడేళ్లుగా కోతుల గుంపుతో ఇబ్బంది పడుతున్నాం. సంబంధిత అధికారులు వానరాలను బంధించి అడవుల్లో వదిలివేయడానికి ఎలాంటి ప్రయత్నాలు చేయడం లేదు. ఎప్పుడూ ఇంటి తలుపులు మూసుకోవాల్సి వస్తోంది.

–అరవింద్, ప్రైవేట్ ఉద్యోగి, హుజూరాబాద్

ప్రజలు జాగ్రత్తగా ఉండాలి



పట్టణంలో కోతుల బెడద ఎక్కువైంది. వీటి వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. కోతుల దాడిలో గాయపడి ఆసుపత్రుల్లో చేరుతున్న వారి సంఖ్య పెరుగుతోంది. వానరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. ముఖ్యంగా చిన్నారులను ఒంటరిగా బయటికు పంపించొద్దు.

– నారాయణ, సూపరింటెండెంట్,హుజూరాబాద్

క్లుప్తంగా

సభాస్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యేలు


సభాస్థలాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యేలు

గంగాధర: మండలంలోని మధురానగర్ చౌరస్తాలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించనున్నారు. సమావేశ స్థలాన్ని గురువారం ఎమ్మెల్యేలు మేడిపల్లి సత్యం, మక్కాన్‌సింగ్ ఠాకూర్ పరిశీలించారు. జనహిత యాత్రలో భాగంగా 24న మండలంలోని ఉప్పరమల్యాల గ్రామం నుంచి కురిక్యాల ద్వారా మధురానగర్ చౌరస్తా వరకు పాదయాత్ర ఉంటుందని, కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, తుమ్మల నాగేశ్వర్‌రావుతో పాటు ఉమ్మడి జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్టీ అధ్యక్షులు పాల్గొంటారని, పాదయాత్ర అనంతరం కరీంనగర్–జగిత్యాల ప్రధాన రహదారి మధురానగర్ చౌరస్తాలో బహిరంగ సభ నిర్వహిస్తామన్నారు.

మంత్రులను కలిసే అవకాశం కల్పించాలి


మాట్లాడుతున్న మాజీ సర్పంచులు

గంగాధర: మండలానికి 24న వస్తున్న మంత్రులను కలిసే అవకాశం కల్పించాలని మాజీ సర్పంచులు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంను కోరారు. మండల కేంద్రంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పదవిలో ఉండగా అప్పు చేసి అభివృద్ధి పనులు చేశామని బిల్లులు రాక అప్పులు పెరుగుతున్నాయని, పాదయాత్రకు వస్తున్న మంత్రులకు సమస్యను చెప్పుకునే అవకాశం కల్పి ంచాలన్నారు. ముందస్తు అరెస్టు చేస్తే పోరా టం ఉధృతం చేయడంతో పాటు పర్యటన అడ్డుకుంటామన్నారు. సమావేశంలో మా జీ సర్పంచు జోగు లక్ష్మీరాజం, నవీన్‌రావు, వేముల దామోదర్, సిరిమల్ల మేఘరాజు, ఎండీ నజీర్, మడ్లపల్లి గంగాధర్, రామిడి సురేందర్, సాగిమహిపాల్‌రావు, ఆదిమల్లు తదితరులున్నారు.

'నారాయణపూర్ రిజర్వాయర్‌పై మాట్లాడే అర్హత లేదు'

గంగాధర: నారాయణపూర్ రిజర్వాయర్ గూర్చి మాట్లాడే అర్హత మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్‌కు లేదని కాంగ్రెస్ నాయకులు విమర్శించారు. గురువారం మండలంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఐదేళ్లు ఎమ్మెల్యేగా ఉండి నారాయణపూర్ నిర్వాసితుల సంక్షేమాన్ని గాలికి వదిలేసి ప్రజలకు ముఖం చూపించలేదని విమర్శించారు. బీఆర్‌ఎస్ పాలనలో నారాయణపూర్ నిర్వాసితులకు న్యాయం చేయలేక పోయారని, మోసపూరిత హామీలు తప్పా చేసిందేమి లేదన్నారు. ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఏడాదిలోపే ప్రాజెక్టుతో పాటు నిర్వాసితుల కోసం ప్రభుత్వం నుంచి రూ.43 కోట్లు మంజూరు చేయించారని పేర్కొన్నారు. సమావేశంలో నాయకులు పురమల్ల మనోహర్, వేముల భాస్కర్, దుబ్బాసి బుచ్చయ్య, జాగిరపు శ్రీనివాస్‌రెడ్డి, బూర్గు గంగన్న, దోర్నాల శ్రీనివాస్‌రెడ్డి, రోమాల రమేష్, సాగి అజయ్‌రావు, వేముల అంజి, మంత్రి మహేందర్, శ్రీనివాస్ తదితరులున్నారు.

ప్రభుత్వ వైద్యంపై ప్రజలకు నమ్మకం కలగాలి


రోగులతో మాట్లాడుతున్న వొడితెల ప్రణవ్

హుజూరాబాద్: ప్రభుత్వ వైద్యంపై ప్రజల్లో నమ్మకం కలిగేలా డాక్టర్లు పనిచేయాలని కాంగ్రెస్ పార్టీ హుజూరాబాద్ నియోజకవర్గ ఇంచార్జి వొడితెల ప్రణవ్ అన్నారు. గురువారం పట్టణంలోని ప్రభుత్వాసుపత్రిని సందర్శించారు. ఆసుపత్రిలోని రోగులతో మాట్లాడారు. హాస్పిటల్‌లో అందుతున్న వైద్య సేవల గూర్చి తెలుసుకున్నారు. పేదలకు కోసం ప్రభుత్వాసుపత్రులకు ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తుందని, వర్షాకాలం దృష్ట్యా ఆసుపత్రికి వచ్చే రోగుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని, మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లు, వైద్య సిబ్బందిని కోరారు.

మెట్‌పల్లి గ్రామంలో పారిశుధ్య పనులు

శంకరపట్నం: మండలంలోని మెట్‌పల్లి గ్రామంలో గురువారం ప్రత్యేక పారిశుధ్య పనులు వైద్య ఆరోగ్యశాఖ, పంచాయతీరాజ్‌శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఫీవర్ సర్వే చేపట్టారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వో చందు, ఎంపీడీవో కృష్ణప్రసాద్, వైద్యాధికారి శ్రావణ్ పాల్గొన్నారు.

వన మహోత్సవం



జమ్మికుంట: మొక్కల పెంపకంతోనే పర్యావరణ పరిరక్షణ సాధ్యమని ప్రిన్సిపల్ డా.రమేశ్ అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల వృక్షశాస్త్ర విభాగం, ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో గురువారం వన మహోత్సవం నిర్వహించారు. ప్రాణకోటికి జీవనాధారం పర్యావరణమేనని పేర్కొన్నారు. కార్యక్రమంలో వైస్‌ప్రిన్సిపల్ డా. ఓదెల్‌కుమార్, స్టాఫ్ సెక్రటరీ గణేశ్, రాజేంద్రం, వృక్షశాస్త్ర విభాగధిపతి రాజ్‌కుమార్, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు రవి, రవీందర్, సాయికుమార్, ప్రశాంత్ అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు.

పైప్‌లైన్ లీకేజీకి మరమ్మతు



ఇల్లందకుంట: మండలంలోని చిన్నకోమటిపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాల సమీపంలోని ఎర్రకుంట వద్ద మిషన్‌భగీరథ పైప్‌లైన్ లీకేజీతో కొన్ని రోజులుగా నీరు వృథాగా పోతోందని ఈ నెల 20న 'సాక్షి'లో వాట్సాప్ కథనం ప్రచురితమైంది. దీంతో ఎంపీడీవో రాజేశ్వర్‌రావు, పంచాయతీ కార్యదర్శి కేతిరి సంజీవ్ కథనానికి స్పందించారు. గురువారం మిషన్ భగీరథ పైపులైన్ లీకేజీకి మరమ్మతు చేయించారు. ఈసందర్భంగా గ్రామస్తులు సాక్షికి కృతజ్ఞతలు తెలిపారు.

వైద్యశిబిరాలు



పరీక్షలు చేస్తున్న డాక్టర్ తులసీదాస్



జమ్మికుంటలో...

జమ్మికుంట: పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాల గరల్స్ హాస్టల్ విద్యార్థులకు, వర్తక సంఘం ఏరియా కాలనీ, మండలంలోని వెంకటేశ్వరపల్లి గ్రామంలో వావిలాల పీహెచ్‌సీ డాక్టర్లు చందన, మహోన్నత పటేల్, బిందు ఆధ్వర్యంలో గురువారం వైద్య శిబిరాలు నిర్వహించారు. 123 మందికి వివిధ పరీక్షలు చేసి మందుల పంపిణీ చేశారు. జ్వర పీడితుల రక్త నమూనాలు సేకరించి ల్యాబ్‌కు పంపించారు. సీజనల్ వ్యాధులు, దోమల నివారణ, డ్రై డే, ఆరోగ్య మహిళ ప్రోగ్రాంపై అవగాహన కల్పించారు. పరిసరాల పరిశుభ్రతపై తీసుకోవాలని జాగ్రత్తలు తెలియజేశారు. కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్‌రెడ్డి, హెల్త్ సూపర్‌వైజర్స్ రత్నకుమారి, సదానందం, హెల్త్ అసిస్టెంట్ నరేందర్, ఏఎన్‌ఎంలు మంజుల, రజిత, రాధా, ఆశాకార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఇల్లందకుంట: మండలంలోని శ్రీరాములపల్లి కేజీబీవీలో ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఆధ్వర్యంలో గురువారం హెల్త్ క్యాంపు నిర్వహించారు. మెడికల్ ఆఫీసర్ డా. తులసీదాస్ ఆధ్వర్యంలో విద్యార్థినులకు వివిధ పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీచేశారు. సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని, వ్యక్తిగత, పరిసరాల శుభ్రత పాటించాలని సూచించారు. కార్యక్రమంలో కేజీబీవీ ప్రిన్సిపాల్ లావణ్య, సీహెచ్‌వో శ్యామల, రోజారాణి, వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

25, 26వ తేదీల్లో మండలస్థాయి క్రీడా పోటీలు


పీఈటీలతో మాట్లాడుతున్న ఎంఈవో రామయ్య

గన్నేరువరం: గన్నేరువరం ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో 25, 26వ తేదీల్లో మండల స్థాయి క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు మండల విద్యాధికారి రామయ్య తెలిపారు. పోటీల నిర్వహణపై మండల కేంద్రంలోని విద్యావనరుల కేంద్రంలో పీఈటీలతో గురువారం సమావేశం నిర్వహించారు. అండర్–14, అండర్–17 బాలబాలికలు ప్రభుత్వ, ప్రైవేటు, కేజీబీవీ, మోడల్ స్కూళ్లలో చదువుతున్నవారు పాల్గొనాలని తెలిపారు. కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, అథ్లెటిక్స్ విభాగాల్లో పోటీలు నిర్వహించి, మండల స్థాయి జట్లను ఎంపిక చేస్తామన్నారు. ప్రతి క్రీడలో ఐదుగురు చొప్పున పంపించాలని, వివరాలకు 9440068866, 9494724946 నంబర్లు సంప్రదించాలని కోరారు. సమావేశంలో మండల పీఈటీలు ప్రవీణా, రమా, మండల కార్యదర్శి వి ప్రవీణా, తదితరులు పాల్గొన్నారు

ఎస్‌జీఎఫ్ క్రీడలు విజయవంతం చేయాలి

చొప్పదండి: మండలస్థాయి ఎస్‌జీఎఫ్ క్రీడా పోటీలను విజయవంతం చేయాలని ఎంఈవో మోహన్ కోరారు. గురువారం నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. సెప్టెంబర్ 2 నుంచి రెండు రోజుల పాటు ఖోఖో, కబడ్డీ, వాలీబాల్ పోటీలు నిర్వహిస్తామని తెలిపారు.

విశ్వకర్మల కుటుంబాలు రోడ్డునపడొద్దు


మాట్లాడుతున్న నాయకులు

హుజూరాబాద్: మార్వాడీలతో విశ్వకర్మల వృత్తి పూర్తిగా దెబ్బతింటుందని, కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి వచ్చిందని హుజూరాబాద్ మండల విశ్వకర్మ సంఘం అధ్యక్షుడు తాటికొండ శ్రీనివాస్ ఆందోళన వ్యక్తం చేశారు. పట్టణంలోని ప్రెస్‌క్లబ్‌లో విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో గురువారం సమావేశం నిర్వహించారు. అన్నిరకాల వ్యాపారాలు చేస్తూ నాణ్యతలేని నాసిరకం వస్తువులు విక్రయిస్తున్నారని, మార్వాడీల గో బ్యాక్ ఉద్యమానికి ఓయూ జేఏసీ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించే రాష్ట్ర బంద్‌కు విశ్వకర్మల సంపూర్ణ మద్దతు ఉంటుందన్నారు. సమావేశంలో సంఘం నాయకులు నందగిరి శ్రీనివాస్, రాంపల్లి భిక్షపతి, రావుల వేణు, వేమునూరి శ్రీనివాస్, చల్లూరి రఘు, బాణాల సత్యం, నందాచారి, భిక్షపతి, పంచకోటి సత్యనారాయణ, బండ్లోజు లింగమూర్తి, రాంపల్లి రాజ్‌కుమార్, మహేందర్, విద్యాసాగర్ ఉన్నారు.

సబ్సిడీ ఎత్తివేసేందుకే యూరియా కొరత


మాట్లాడుతున్న రవీందర్‌గౌడ్, నాయకులు

చిగురుమామిడి: సబ్సిడీ ఎత్తివేసేందుకు కేంద్ర ప్రభుత్వం యూరియా కొరత సృష్టిస్తోందని బీఎస్పీ హుస్నాబాద్ నియోజకవర్గ ఇంచార్జి పచ్చిమట్ల రవీందర్ గౌడ్ అన్నారు. గురువారం చిగురుమామిడిలో పలువురు రైతులను కలిసి మాట్లాడారు. యూరియాపై సబ్సిడీని ఎత్తివేసేందుకే నానో యూరియా వాడాలని ప్రచారం చేస్తోందని, రైతులు సొసైటీ, డీసీఎంఎస్‌ల ఎదుట క్యూలో నిలబడినా దొరకడంలేదని, ఇప్పటికైనా కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్‌కుమార్ రైతులకు కేంద్రం నుంచి రావాల్సిన యూరియాను తెప్పించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రైతుల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందన్నారు. వెంట బీఎస్పీ చిగురుమామిడి మండల అధ్యక్షుడు ఎనగందుల శ్రావణ్, నాయకులు శంకర్, ఎం శ్రీనివాస్, రైతులు కొండల్‌రెడ్డి, చిట్యాల మోహన్, మేకల బొందయ్య, బొట్ల పోచయ్య పలువురు పాల్గొన్నారు.

స్వర్ణామృత ప్రాసన గుళికలు పంపిణీ


గుళికలు వేస్తున్న వికాస తరంగిణి సభ్యులు

జమ్మికుంట: పట్టణంలోని శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో వికాస తరంగిణి జమ్మికుంటశాఖ ఆధ్వర్యంలో పుష్యమి నక్షత్రం పురస్కరించుకొని గురువారం ఆయుర్వేద స్వర్ణామృత ప్రాసన గుళికల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఆరు నుంచి పదహారేళ్ల పిల్లలకు గుళికలు, మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకుడు డింగరి హరికృష్ణమాచార్య, వికాస తరంగిణి జమ్మికుంటశాఖ సభ్యులు అంతం రాజిరెడ్డి, ప్రభాకర్‌రావు, రామడుగు రవీందర్‌రావు, శంకర్‌రెడ్డి, ఎదులాపురం వెంకటేష్, సమ్మయ్య, పొన్నగంటి సురేష్, రజితదేవి తదితరులు పాల్గొన్నారు.



చొప్పదండి: పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా నుంచి భూపాలపట్నం వైపు వెళ్లే తారు రోడ్డుపై ప్రవహిస్తున్న నీటితో వాహనదారులు, స్థానికులు ఇబ్బంది పడుతున్నారు. రోడ్డుపై నీరు నిలుస్తుండటంతో బురదమయంగా మారుతోందని, మురుగుకాలువ లేకపోవడంతో ఏళ్లుగా ఇదే పరిస్థితి ఉందని సంబంధిత అధికారులు తాత్కాలిక చర్యలు చేపట్టి నీరు రోడ్డుపై పారకుండా చూడాలని కోరుతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి
నాగరాజు, మున్సిపల్ కమిషనర్, చొప్పదండి: సెల్ నం 99492 67882

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది.

మా ఫోన్ నంబర్లు: 9393557752, 9848408781, 8790144227

కరీంపేటలో డీఎల్‌పీవో విచారణ


హద్దులు పరిశీలిస్తున్న డీఎల్‌పీవో శ్రీనివాస్

శంకరపట్నం: మండలంలోని కరీంపేట గ్రామంలో గురువారం ఓ ఇంటి నిర్మాణంపై హుజూరాబాద్ డీఎల్‌పీవో శ్రీనివాస్ విచారణ చేపట్టారు. జీపీ స్థలం ఆక్రమించి ఓ వ్యక్తి ఇల్లు నిర్మిస్తున్నాడని మాజీ సర్పంచ్ కొడుకు హరీశ్ గతంలో కలెక్టర్‌కు ఫిర్యాదు చేయగా ఎంపీడీవో కృష్ణప్రసాద్, ఎంపీవో ప్రభాకర్ విచారణ చేసినప్పటికీ సమస్య పరిష్కారం కాలేదు. ఇంటినిర్మాణ పనులు ఆగిపోవడంతో రెండు నెలలుగా బాధితుడు అధికారుల చుట్టూ తిరుగుతున్నాడు. ఇంటి నిర్మాణానికి అనుమతి ఇవ్వాలని జిల్లా అధికారులు ఫిర్యాదు చేశాడు. గురువారం డీఎల్‌పీవో సమక్షంలో ఇరువర్గాలు వాగ్వాదానికి దిగారు. ఇరువర్గాలను శాంతింపజేసిన గ్రామస్తులు విచారణ పూర్తి చేయాలని అధికారులను కోరారు. జీపీ వెనుక భాగంలో పురాతన పునాది ఆనవాళ్లు ఉండగా ఓవ్యక్తి చెప్పిన విధంగా డీఎల్‌పీవో ముగ్గుపోసి, నివేదికను ఉన్నతాధికారులకు అందిస్తామని తెలిపారు. ఏకపక్ష నిర్ణయం తీసుకోవద్దని మాజీ ప్రజాప్రతినిధులు గాండ్ల తిరుపతయ్య, ఏనుగుల అనిల్‌లు డీఎల్‌పీవోకు విన్నవించారు. వెంట ఎంపీవో ప్రభాకర్, కార్యదర్శి ఉన్నారు.

నీళ్లున్నా నారాయణపూర్ రిజర్వాయర్ నింపడం లేదు


మాట్లాడుతున్న రవిశంకర్, నాయకులు

గంగాధర: ఎల్లంపల్లి ప్రాజెక్టు నిండి లక్షల క్యూసెక్కుల నీరు వృథాగా పోతోందని, మండలంలోని నారాయణపూర్ రిజర్వాయర్‌ను ఎందుకు నింపడం లేదని మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. గురువారం బీఆర్‌ఎస్ నాయకులతో కలిసి నారాయణపూర్ రిజర్వాయర్‌ను నింపే పంపు హౌస్‌ను పరిశీలించారు. రిజర్వాయర్ నింపడం ద్వారా చెరువు, కుంటల్లోకి నీరు చేసి లక్షల ఎకరాలకు సాగు నీరు అందుతుందని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే పట్టించుకోవడం లేదని, గాంధీభవన్‌లో మీటింగ్‌లు పెడుతూ రైతులను విస్మరిస్తున్నారని అన్నారు. నారాయణపూర్ చెరువు నిండితే కాలువలు, ఎత్తి పోతల ద్వారా చొప్పదండి, రామడుగు, గంగాధర మండలాలతో పాటు రాజన్నసిరిసిల్ల , జగిత్యాల జిల్లాలోని పలు మండలాలకు సాగు నీరందడంతో పాటు యాసంగికి ఇబ్బంది ఉండదన్నారు. భూ నిర్వాసితులకు ఇచ్చిన హామీలు అమలు కావడంలేదని, రిజర్వాయర్‌కు సాగు నీరందించకపోతే రైతుల పక్షాన ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు.

చెడు వ్యసనాలతో జీవితం అంధకారం



మాట్లాడుతున్న సీఐ సదన్ కుమార్

తిమ్మాపూర్: విద్యార్థులు, యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, చెడు వ్యసనాలతో జీవితాలను అంధకారం చేసుకోవద్దని విజన్ రిస్క్ ఫౌండేషన్ సభ్యుడు మాచర్ల అంజయ్య అన్నారు. ఫౌండేషన్ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల నిర్మూలనపై రామకృష్ణకాలనీలో గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి, సీఐ సదన్‌కుమార్, ఎస్సై శ్రీకాంత్ గౌడ్, ఎక్సైజ్ ఎస్సై భారతి హాజరై మాట్లాడారు. తల్లిదండ్రులు పిల్లలను పర్యవేక్షించాలని సూచించారు. యువత లక్ష్యంతో ముందుకు సాగాలన్నారు. కార్యక్రమంలో నుస్తులాపూర్ సింగిల్ విండో చైర్మన్ రవీందర్ రెడ్డి, రెడ్డి సంఘం అధ్యక్షుడు దావు సంపత్ రెడ్డి, మాజీ సర్పంచ్ కిన్నెర సారయ్య, మాజీ ఉప సర్పంచ్ గుజ్జుల ప్రణీత్ రెడ్డి, నాయకులు సంగుపట్ల మల్లేశం, ఎడ్ల భూమి రెడ్డి, వినుకొండ సంపత్, తురుపాటి అజయ్, వినుకొండ నరేష్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మహేష్ చంద్ర, అల్వాల కుమార్, మాజీ వార్డ్ సభ్యులు మాచర్ల శ్రీనివాస్ గౌడ్, గోనె లయ్య, గుండు భూమయ్య పాల్గొన్నారు.

సమాజ పురోగతి మహిళలతోనే సాధ్యం


ఫుడ్ ఫెస్టివల్‌ను పరిశీలిస్తున్న మెప్మా డైరెక్టర్, కమిషనర్

హుజూరాబాద్: సమాజ పురోగతి మహిళలతోనే సాధ్యమవుతుందని మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ వేణు మాధవరెడ్డి అన్నారు. పట్టణంలోని ము న్సిపల్ కార్యాలయ ఆవరణలో మున్సిపాలిటీ ఆధ్వర్యంలో వందరోజుల స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా మెప్మా సర్వసభ్య సమావేశం ఫుడ్ ఫెస్టివల్‌ను గురువారం నిర్వహించారు. పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) ఆధ్వర్యంలో మహిళలతో ఏర్పాటు చేసిన ఫుడ్ ఫెస్టివల్ ఆకట్టుకుంది. తినుబండారులతో పాటు దుస్తులు, రాగి జావ, చేపలు, గృహోపకరమైన పనిముట్లు వస్తువులు, బియ్యం, వివిధ రకాల తినుబండారాల స్టాల్స్‌లో ఏర్పాటు చేశారు. ఈ మహాసభలో మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య, మెప్మా డిఎంసి శ్రీవాణి, మున్సిపల్ మేనేజర్ రావుల భూపాల్ రెడ్డి, టిపిఓ అశ్విని గాంధీ, టిఎంసి మల్లేశ్వరి, స్త్రీ నిధి మేనేజర్ అనిల్‌మున్సిపల్ ఉద్యోగులు పాల్గొన్నారు.